ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :14	హైదరాబాద్	శుక్రవారం	నవంబర్ 13 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

ఆన్లైన్ విధానం ఉన్నా మధ్యవర్తుల చుట్టూనే వ్యవహారం నడుస్తోంది

మెదక్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో



- పైసలిస్తేనే ఫైలు కదులుతుందా-..?
- మెదక్ జిల్లా మెదక్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అవినీతి మయం ,?
- రిజిస్ట్రేషన్‌కు ఒకొక్క దానికి ఒకోక్కో రేటు..!
- డాక్యుమెంట్ రైటర్లే మధ్యవర్తులా..?
- పెన్సిల్ కోడ్ ఉంటేనే సంతకాలా..?
- మెదక్ జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పై ఆరోపణల వెల్లువ!
- ఆన్‌లైన్ స్లాట్.. ఆన్‌లైన్ చెల్లింపులు..!
- అయినా లంచాల దందా ఆగలేదంటున్న క్రయ విక్రయదారులు
- ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లా..?
- మెదక్ జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పై సంచలన ఆరోపణలు!

నాన్ లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపైనా ఆరోపణలు



,సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల నాన్ లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ?కొన్ని సందర్భాల్లో నిబంధనలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.!ఇక ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములకు సంబంధించి కూడా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొద్ది రోజుల క్రితం మెదక్ ప్రాంత సమీపంలోని ప్రభుత్వ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారాయన్న సమాచారం స్థానికంగా చర్చకు వచ్చింది. ?అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.విలువైన భూములు.. భారీగా ముడుపుల ఆరోపణలు మండల పరిధిలోని చుట్టుపక్కల భూముల విలువ భారీగా పెరగడంతో రిజిస్ట్రేషన్ వ్యవహారాలు కీలకంగా మారాయి.చిన్న చిన్న సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన డాక్యుమెంట్లను భారీ మొత్తాలు తీసుకుని క్లియర్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.:!ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు.. రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగితే అంత మొత్తంలో వసూళ్లు అన్నట్లుగా వ్యవహారం సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఆన్‌లైన్ విధానం ఉన్నా.. మధ్యవర్తుల చుట్టూనే వ్యవహారం?

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్, అప్లికేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల చెల్లింపులను ఆన్‌లైన్‌లోనే చేసే అవకాశం కల్పించింది.అయితే ఆన్‌లైన్ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ.. డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కష్టంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.,?దీంతో ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానం లక్ష్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ దాడులు.. అయినా మారని పరిస్థితి?

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి జూనియర్ అసిస్టెంట్ తో పాటు డాక్యుమెంట్ రైటర్లపై చర్యలు తీసుకోవాలి ప్రస్తుతం మళ్లీ లంచాల ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.ఏసీబీ దాడులు జరుగుతున్నా.. అధికారుల వ్యవహారశైలిలో మార్పు రావడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించి మెదక్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆధారాలతో సహా వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మెదక్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలోకి తీసుకువచ్చినా.. క్షేత్రస్థాయిలో మాత్రం లంచాల బెడద తగ్గడం లేదంటూ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ డబ్బులు ఇవ్వనిదే చిన్నపాటి రిజిస్ట్రేషన్ పని కూడా ముందుకు సాగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతి డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు నిర్ణయించి వసూళు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వ్యవహారం నడుస్తోందని.. వారి ద్వారా ముడుపులు చెల్లిస్తేనే కొన్ని పనులు సులభంగా పూర్తవుతున్నాయని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.?

పెన్సిల్ కోడ్ ఉంటేనే సంతకాలా..?

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కొన్ని డాక్యుమెంట్లపై పెన్సిల్‌తో రాసే ప్రత్యేక గుర్తులు లేదా కోడ్‌ల ఆధారంగానే సంబంధిత అధికారులు సంతకాలు చేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ?నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పని చేయించుకోవడం కష్టంగా మారిందని.. మధ్యవర్తుల ద్వారా వెళ్తేనే పనులు సజావుగా జరుగుతున్నాయని పలువురు అంటున్నారు.:!మరోవైపు ఓ ఉద్యోగి లంచం మొత్తాన్ని నేరుగా చెప్పకుండా క్యాలిక్యులేటర్‌లో అంకెలు టైప్ చేసి చూపిస్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :14	హైదరాబాద్	శుక్రవారం	నవంబర్ 13 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



- ఏపీ తీరానికి వర్షసూచన
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- నవంబర్ 13 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం
- వాయుగుండంగా బలపడే సూచనలు.. తుపానుపై ఇంకా స్పష్టత లేదు
- ఏపీ, తమిళనాడు తీరాల వైపు పయనించే అవకాశమంటున్న నమూనాలు

న్యూఢిల్లీ, నవంబర్ 12 (మనప్రజాప్రతినిధి): వరుసగా రెండు తుపాన్లు ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంతో పాటు ఒడిశాలోని పలు ప్రాంతాలను ప్రభావితం చేసిన కొద్ది రోజులకే బంగాళాఖాతంలో మరోసారి వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంపై భారత వాతావరణ శాఖ నిశితంగా పరిశీలిస్తోంది. ఈ ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో నవంబర్ 13 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. అనంతరం ఇది మరింత బలపడి నవంబర్ 14 నాటికి తీవ్ర అల్పపీడనంగా, నవంబర్ 15 నాటికి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నట్లు వాతావరణ పరిస్థితులు వెల్లడిస్తున్నాయి. అయితే ఈ వ్యవస్థ తదుపరి కదలికలు, దిశ, తీవ్రతపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం తుపానుగా మారే అవకాశాలపై ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ నిపుణులు కూడా విశ్లేషణ చేస్తున్నారు. ప్రస్తుతం సముద్రం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో ఈ వ్యవస్థ మరింత బలపడే అవకాశం ఉందని స్కైమెట్ వాతావరణ నిపుణుడు మహేష్ పలావత్ అభిప్రాయపడినట్లు సమాచారం. ఒకవేళ ఇది 2

భారత్ సమ్మిట్‌కు మల్లికార్జున ఖర్గేకు భట్టి విక్రమార్క ఆహ్వానం

- బెంగళూరులో ఖర్గేతో భట్టి విక్రమార్క భేటీ
- నవంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో సమ్మిట్
- రెండో ఎడిషన్‌కు హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానం
- సామాజిక న్యాయం, సమానత్వంపై చర్చ



హైదరాబాద్, నవంబర్ 12 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లో నవంబర్ 13, 14 తేదీల్లో నిర్వహించనున్న రెండో ఎడిషన్ భారత్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఏఐసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. బెంగళూరులో ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన భట్టి విక్రమార్క, సమ్మిట్‌కు సంబంధించిన వివరాలను తెలియజేసి కార్యక్రమానికి రావాలని కోరారు. రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో జరగనున్న ఈ సమావేశాలకు ఖర్గే హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంటుందని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. ఈ భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై భారత్ సమ్మిట్‌లో చర్చించనున్న నేపథ్యంలో ఖర్గేకు ఆహ్వానం అందించినట్లు తెలిపారు. ఈ అంశాలపై ఆయనతో అర్థవంతమైన చర్చ జరిగిందని పేర్కొన్నారు. సామాజిక 2

మీ కలతోపాటు..ఆంధ్రప్రదేశ్ కలనూ నిజం చేయండి

పవన్ కల్యాణ్

- విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఉప ముఖ్యమంత్రి ప్రసంగం
- రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తి భద్రత, వేగంగా అనుమతులు కల్పిస్తామని భరోసా
- గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- చిన్న పరిశ్రమలను భాగస్వామ్యం చేస్తూ స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలని సూచన



శ్రీలంక, రష్యాతో ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య బంధాల విస్తరణకు చర్చలు

- ఇరు దేశాల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- వస్త్ర, పర్యాటక రంగాల్లో పెట్టుబడులకు శ్రీలంకతో చర్చలు
- రక్షణ, అల్యూమినియం, సముద్ర ఉత్పత్తులపై రష్యాతో సంప్రదింపులు
- వాణిజ్యం, రవాణా, పరిశోధన రంగాల్లో సహకారానికి ప్రతిపాదనలు



2

చెన్నై పోర్టులో రూ.7.72 కోట్ల ఎర్రచందనం పట్టివేత

- మలేషియాకు తరలించే ప్రయత్నాన్ని అడ్డుకున్న డీఆర్ఐ
- కాగితపు లామినేట్ రోల్స్ పేరిట ఎగుమతికి యత్నం
- 12.87 టన్నుల నాణ్యమైన ఎర్రచందనం స్వాధీనం
- కస్టమ్స్ చట్టం కింద సరుకు సీజ్


3

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



తుపానుగా రూపాంతరం చెందితే దానికి 'అక్వాన్' అనే పేరు పెట్టనున్నారు. ఈ పేరును ఇరాన్ సూచించింది. అయితే అల్పపీడనం ఏర్పడటం, అది వాయుగుండంగా మారడం, చివరకు తుపానుగా బలపడటం అనేవి వేర్వేరు దశలు కావడంతో ప్రస్తుత అంచనాలను తుది నిర్ణయాలుగా భావించకూడదని వాతావరణ పరిస్థితులు సూచిస్తున్నాయి. వాతావరణ నమూనాల అంచనాల ప్రకారం ఈ వ్యవస్థ భారత తూర్పు తీరం వైపు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాల దిశగా కదిలే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇది ప్రయాణించే మార్గంపై ఇంకా పూర్తి స్పష్టత లేదు. సముద్రంలోనే దిశ మార్చుకునే అవకాశాన్ని కూడా కొన్ని వాతావరణ నమూనాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం భారత వాతావరణ శాఖ ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని గానీ, నిర్దిష్ట ప్రాంతంలో తీరం దాటుతుందని గానీ అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఏపీ, తమిళనాడు తీరాలకు ముప్పు ఉందనే అంచనాలను ప్రాథమిక సూచనలుగానే పరిగణించాల్సి ఉంటుంది. రాబోయే రోజుల్లో వ్యవస్థ కదలికలను బట్టి మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా హిమాలయ ప్రాంతాల్లోనూ వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. కశ్మీర్, పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి సుమారు 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షం, మంచు కురిసే అవకాశం ఉంది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోనూ వర్షసూచన ఉన్నట్లు అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవడంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. పర్వత ప్రాంతాల్లో వాతావరణ మార్పుల నేపథ్యంలో స్థానిక పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లోనూ రాబోయే రోజుల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. నవంబర్ 12 నుంచి 14 మధ్య తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. నవంబర్ 16, 17 తేదీల్లోనూ ఈ ప్రాంతాల్లో వర్షసూచన ఉంది. కేరళ, మాహే ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాలు, యానాం, రాయలసీమలో నవంబర్ 14 నుంచి 17 మధ్య అక్కడక్కడా వర్షాలు పడొచ్చని అంచనా వేస్తున్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లో నవంబర్ 12 నుంచి 17 వరకు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఈశాన్య భారతదేశంలోని అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో నవంబర్ 12న కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. పశ్చిమ, మధ్య భారతదేశంలో మాత్రం ప్రస్తుతానికి పెద్దగా వర్షసూచనలు లేవని, ప్రధానంగా పొడి వాతావరణం కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు నవంబర్ రెండో వారం కొనసాగుతున్నప్పటికీ ఉత్తర, మధ్య భారతదేశంలోని పలు ప్రాంతాల్లో చలి ఇంకా ఆశించిన స్థాయిలో మొదలుకాలేదు. కొన్ని ప్రాంతాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం కదలికలతో దక్షిణాది వర్షపాతంపై ప్రభావం ఎలా ఉంటుందో రాబోయే రోజుల్లో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

భారత్ సమ్మిట్‌కు మల్లికార్జున ఖర్గేకు భట్టి విక్రమార్క ఆహ్వానం

న్యాయం, సమానత్వం కోసం మల్లికార్జున ఖర్గే దీర్ఘకాలంగా చేస్తున్న కృషి భారత్ సమ్మిట్ ఆశయాలకు స్ఫూర్తిదాయకమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కులు, వారి అభ్యున్నతి, సమాజంలో సమానత్వం సాధించేందుకు ఖర్గే ప్రదర్శిస్తున్న నిబద్ధత సమ్మిట్ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని వివరించారు. ఈ విలువలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న సమావేశానికి ఆయన హాజరైతే చర్చలకు మరింత ప్రాధాన్యత చేకూరుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.భారత్ సమ్మిట్ రెండో ఎడిషన్‌ను హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నవంబర్ 13, 14 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమంలో సామాజిక, రాజకీయ, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరగనున్నాయి. సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి అంశాలను సమ్మిట్ ప్రధాన లక్ష్యాల్లో భాగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు.ఖర్గేను స్వయంగా కలిసి ఆహ్వానించడం ద్వారా సమ్మిట్‌కు ఆయన హాజరుపై భట్టి విక్రమార్క ప్రత్యేక ఆసక్తి చూపించారు.



బెంగళూరులో జరిగిన ఈ సమావేశంలో సమ్మిట్ ఉద్దేశాలు, దాని ప్రాధాన్యతపై వివరించినట్లు తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఖర్గే చేస్తున్న కృషి కార్యక్రమ ఆలోచనలకు దగ్గరగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగే సమావేశానికి ఆయనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నవంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారత్ సమ్మిట్‌కు మల్లికార్జున ఖర్గేకు ఘన స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సమ్మిట్‌లో ఆయన పాల్గొనాలని కోరుతూ ప్రత్యేక ఆహ్వానం అందించినట్లు వెల్లడించారు. సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి అంశాలపై జరిగే చర్చల్లో ఖర్గే భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

శ్రీలంక, రష్యాతో ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య బంధాల విస్తరణకు చర్చలు






అమరావతి, నవంబర్ 12 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలను విస్తరించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీలంక, రష్యా దేశాల ప్రతినిధులతో కీలక సమావేశాలు నిర్వహించారు. భారతదేశంలో శ్రీలంక హైకమిషనర్ మహిషిణి కొలొన్నె, రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్‌తో విడివిడిగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, వివిధ రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. రెండు దేశాలతో ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు కొత్త వాణిజ్య, పారిశ్రామిక అవకాశాలు తీసుకురావడమే లక్ష్యంగా ఈ భేటీలు జరిగాయి. సీఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సంబంధాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తోంది.శ్రీలంక హైకమిషనర్ మహిషిణి కొలొన్నెతో జరిగిన సమావేశంలో వస్త్ర, దుస్తుల తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రంగాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను వినియోగించుకోవడం, శ్రీలంక సంస్థల భాగస్వామ్యాన్ని పెంచుకోవడంపై అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే సముద్ర తీర పర్యాటకం, ఆతిథ్య రంగం, వ్యవసాయం, ఆక్వాకల్చర్ రంగాల్లో పరస్పర సహకారాన్ని విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఈ రంగాల్లో పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార సంబంధాల ద్వారా ఇరు ప్రాంతాలకు ప్రయోజనం కలిగే అంశాలను చర్చించారు.కొలంబోవిశాఖపట్నం మధ్య విమాన, సముద్ర రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడంపైనా చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. రెండు ప్రాంతాల మధ్య రాకపోకలు, సరుకు రవాణా సౌకర్యాలు మెరుగుపడితే పర్యాటకం, వాణిజ్యం మరింత విస్తరించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సముద్ర మార్గాల అనుసంధానం ద్వారా ఎగుమతులు, దిగుమతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని చర్చించారు. శ్రీలంకతో ఇప్పటికే ఉన్న భౌగోళిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు రవాణా రంగంలో సహకారం కీలకమని సమావేశంలో ప్రస్తావించారు.రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్‌తో జరిగిన సమావేశంలో అల్యూమినియం తయారీ, రక్షణ రంగం, అంతరిక్ష, విమానయాన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చలు జరిగాయి. రాష్ట్రంలో అల్యూమినియం పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడం, రక్షణ, వైమానిక రంగాల్లో సాంకేతిక సహకారాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలను చంద్రబాబు ప్రస్తావించారు. సముద్ర ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు రష్యా మార్కెట్‌లో ఉన్న అవకాశాలను కూడా పరిశీలించారు. ఈ రంగాల్లో వాణిజ్య సంబంధాలను విస్తరించేందుకు ఇరు దేశాల మధ్య సమన్వయం అవసరమని చర్చించారు.పట్టణ రవాణా రంగంలో మెట్రో రైలు, ఇతర నగర రవాణా వ్యవస్థల అభివృద్ధికి రష్యాతో సహకారం పొందే అవకాశాలపైనా సమావేశంలో చర్చించారు. మౌలిక సదుపాయాల కల్పనలో అనుభవం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం ద్వారా రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి తోడ్పడే అంశాలను పరిశీలించారు. విద్యాసంస్థల మధ్య సంబంధాలు, పరిశోధన, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలను ప్రోత్సహించడంపైనా అభిప్రాయాలు పంచుకున్నారు. పారిశ్రామిక రంగంతో పాటు విద్య, పరిశోధన, సాంస్కృతిక రంగాల్లోనూ ఇరు దేశాల మధ్య సంబంధాలను విస్తరించేందుకు అవకాశాలున్నాయని చర్చించారు.శ్రీలంక, రష్యా ప్రతినిధులతో జరిగిన ఈ సమావేశాలు ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలను పెంచుకునే దిశగా ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వస్త్ర పరిశ్రమలు, పర్యాటకం, వ్యవసాయం, ఆక్వాకల్చర్, అల్యూమినియం తయారీ, రక్షణ, రవాణా వంటి కీలక రంగాల్లో కొత్త అవకాశాలకు మార్గం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధన, విద్య, సాంస్కృతిక మార్పిడి ద్వారా కూడా అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎగుమతుల అవకాశాలు తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్చలను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

మీ కలతోపాటు..ఆంధ్రప్రదేశ్ కలనూ నిజం చేయండి పవన్ కల్యాణ్



విశాఖపట్నం, నవంబర్ 12 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ అవకాశాలకు నిలయమని, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను పారిశ్రామికవేత్తల ఆశయాలతో అనుసంధానించి ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులు స్పష్టమైన దూరదృష్టితో రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, వారి ఎదుగుదలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు భద్రత కల్పించడం, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేయడం ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు తమ భవిష్యత్తుపై నమ్మకంతో ముందడుగు వేస్తే, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుతారని పేర్కొన్నారు.విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు 58 దేశాల నుంచి సుమారు 3,800 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సదస్సుకు ముందు మంత్రి నారా లోకేశ్ ఉప ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రానికి రానున్న పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు సంబంధించిన అంశాలను వివరించారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక నమూనాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్‌కు 1,053 కిలోమీటర్ల తీరప్రాంతం ఉండటం, ఆగ్నేయాసియా దేశాలకు అనుసంధానంగా ఉండే భౌగోళిక స్థానం పెట్టుబడులకు అనుకూలమని పవన్ కల్యాణ్ వివరించారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన యువత, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, నూతన ఆలోచనలకు కొదవ లేదన్నారు. 1995 నుంచి సీఐఐ సదస్సుల ద్వారా ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి పనిచేస్తున్నారని గుర్తుచేశారు. 2024 సీఐఐ సదస్సులో 714 సంస్థలతో రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, వాటి ద్వారా 19.3 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన ప్రాంతీయ సదస్సులో 15 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.4,256 కోట్ల పెట్టుబడులు, 14 వేల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని వివరించారు.ప్రస్తుత సదస్సు ద్వారా 150 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. భారీ పరిశ్రమలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పరిశ్రమలు తోడ్పడాలని చెప్పారు. పెట్టుబడుల ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశ్రమల కార్యకలాపాలు త్వరగా ప్రారంభమై వాటి ఫలితాలు ప్రజలకు అందాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు. పరిశ్రమల అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. ఉత్పత్తి, లాభాలకే పరిమితం కాకుండా నూతన ఆవిష్కరణలు, స్థానిక మానవ వనరుల సామర్థ్యాన్ని గుర్తించి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రకృతికి నష్టం కలగకుండా బాధ్యతాయుతమైన పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహించేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీలు, సీఐఐ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నై పోర్టులో రూ.7.72 కోట్ల ఎర్రచందనం పట్టివేత



న్యూఢిల్లీ, నవంబర్ 12 (మనప్రజాప్రతినిధి): మలేషియాకు ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలించేందుకు జరిగిన ప్రయత్నాన్ని రెవెన్యూ నిఘా విభాగం (డీఆర్ఐ) అధికారులు అడ్డుకున్నారు. చెన్నైకి చెందిన ఓ స్మగ్లింగ్ ముఠా ఈ అక్రమ రవాణాకు ప్రయత్నిస్తున్నట్లు నిర్దిష్ట సమాచారం అందడంతో చెన్నై పోర్టులో ఎగుమతికి సిద్ధంగా ఉన్న కంటైనర్‌ను అధికారులు తనిఖీ చేశారు. నవంబర్ 9 నుంచి 11వ తేదీ మధ్య చేపట్టిన ఈ చర్యల్లో భారీగా ఎర్రచందనం పట్టుబడింది. సదరు కంటైనర్‌లో 'పేపర్ లామినేట్ రోల్స్' ఉన్నట్లు ఎగుమతి పత్రాల్లో ప్రకటించారు. అయితే అందిన సమాచారంతో అనుమానం వచ్చిన అధికారులు, నౌకలోకి కంటైనర్‌ను ఎక్కించకముందే దానిని నిలిపివేశారు. నవంబర్ 9, 10 తేదీల్లో కంటైనర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ప్రకటించిన సరుకు వివరాలకు, లోపల ఉన్న వస్తువులకు మధ్య తేడా బయటపడింది.కంటైనర్‌లో 12.87 మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఎర్రచందనం దుంగలను అధికారులు గుర్తించారు. ప్రకటించిన కాగితపు లామినేట్ సరుకులో కొద్ది మొత్తాన్ని మాత్రమే ఉంచి, మిగిలిన ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను, కంకర రాళ్లను అమర్చి అక్రమ రవాణాకు ప్రయత్నించినట్లు తనిఖీల్లో వెల్లడైంది. ఈ విధంగా అసలు సరుకును దాచిపెట్టి ఎగుమతి చేసేందుకు ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు రూ.7.72 కోట్లుగా అంచనా వేశారు. ఎగుమతి కోసం సిద్ధం చేసిన కంటైనర్‌లో ఇంత భారీ మొత్తంలో ఎర్రచందనం బయటపడటం అక్రమ రవాణా ప్రయత్నం తీవ్రతను వెల్లడించింది. చెన్నైకి చెందిన ముఠా మలేషియాకు ఈ సరుకును తరలించేందుకు ప్రయత్నించినట్లు డీఆర్ఐకి అందిన సమాచారం ఆధారంగా అధికారులు చర్యలు చేపట్టారు.ఎర్రచందనం దుంగలతో పాటు వాటిని దాచేందుకు ఉపయోగించిన కవర్ సరుకును కూడా కస్టమ్స్ చట్టం, 1962 ప్రకారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నౌకలోకి ఎక్కించే ముందే కంటైనర్‌ను అడ్డుకోవడంతో అక్రమ ఎగుమతి ప్రయత్నం విఫలమైంది. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను కేంద్ర ప్రభుత్వ సమాచార విభాగం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలు,మొగ్గు చూపాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 12:ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటం, భూగర్భ జలమట్టాలు పడిపోవడం, సాగునీటి వనరుల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని చేగుంట మండలం లోని అనంతసాగర్ గ్రామసభ లో జిల్లా వ్యవసాయధికారి దేవుకుమార్ సూచించారు.నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, సజ్జ, కంది, పెసర, మినుము, శనగ వంటి పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వి . శ్రీధర్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు మెంబెర్స్, తాసిల్దార్ బాల్ లక్ష్మి , ఎంపీడీఓ చిన్న రెడ్డి,,హరిప్రసాద్ , ఇరిగేషన్ ఎ ఈ , ఎలక్ట్రిసిటీ ఎఈ , హోసింగ్ ఎ ఈ , ఏపీ ఓ , ఏఈవో రైతులు పాలుగోన్నారు.

పువ్వాడ ఉదయ్ నగర్ లో నార్కోటిక్ జగిలాలతో విస్తృత తనిఖీలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ ఖమ్మంఇన్స్పెక్టర్ కరుణాకర్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ దుకాణాలలో గంజాయిని చాక్లెట్లు, సిగరెట్, పౌడర్ రూపంలో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో పువ్వాడ ఉదయ్ నగర్ పరిసరాలలో పాడుబడ్డ బంగ్లాలు, నిర్మానుష ప్రాంతాలు, పార్కులు, కిరాణా దుకాణాలు, పాన్‌డబ్బాలలో తనిఖీలు ముమ్మరం చేశారు. గంజాయి హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి, పాన్‌షాపులు, కిరాణా దుకాణాలు ముసుగులో జరుగుతున్న అక్రమ అమ్మకాలను పోలీసులు పసిగట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పరిసర ప్రాంతాలలో, ప్రాంగణానికి సమీపంలోని దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల ఆనవాళ్లను గుర్తించేలా తనిఖీలు చేపట్టారు.

పటిష్టమైన దర్యాప్తు, సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పటిష్టమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమర్పణతో నిందితులకు న్యాయస్థానంలో శిక్ష పడేలా కృషి చేయాలని, తద్వారా బాధితులకు సత్వర, సముచిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...కేసుల ట్రయల్ ప్రక్రియలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, విచారణ సమయంలో తలెత్తే లోపాలు, పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు.కేసులకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాధారాలు ఈ-సాక్ష్య యాప్‌లో నిబంధనల ప్రకారం నమోదు చేసి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్ణీత గడువులో నాణ్యమైన ఛార్జ్‌షీట్లు న్యాయస్థానాల్లో దాఖలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి చెప్పారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అత్యంత కీలకమైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించడంతో పాటు బాధిత కుటుంబంపై చికిత్స ఖర్చుల భారం తగ్గించేందుకు అమలవుతున్న పీఎం రహత్ పథకం ద్వారా ప్రభుత్వం గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందిస్తు విషయాన్ని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిదంగా గంజాయి వినియోగదారులను పట్టుకున్న సందర్భాల్లో కేవలం వినియోగదారులకే పరిమితం కాకుండా, వారికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తుల వివరాలను లోతుగా విచారించాలని, గంజాయి సరఫరా వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులు, సరఫరా నెట్‌వర్క్, అసలు మూలాలను గుర్తించి, మూలాల నుంచే గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేలా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, నిందితులందరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి జరిగే అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న నేరస్థులను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. వారి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సెకండ్‌హ్యాండ్ వాహనాల విక్రయదారుల వద్ద ఉన్న వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, యాజమాన్య బదిలీ పత్రాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. సరైన పత్రాలు లేని వాహనాల విక్రయాలు జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపడుతూ అమలు తీరును సమీక్షించాలన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు, సాంబరాజు, నరసింహారావు, సర్వర్, సత్యనారాయణ, సిఐ లు పాల్గొన్నారు.

వేసవి తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

ఎల్-నినో ప్రభావంపై కర్నాల పల్లి లో ప్రత్యేక సమీక్ష సమావేశం



చేగుంట నవంబర్ 12, ఎల్-నినో ప్రభావంతో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చేగుంట ఎంపీడీవో చిన్న రెడ్డి అధికారులకు, గ్రామ సర్పంచ్‌లకు సూచించారు. ఇందులో భాగంగా గురువారం చేగుంట మండలం లోని కర్నాల పల్లి గ్రామం లొ సర్పంచ్ దుర్గ దేవి అధ్యక్షతన ఎల్-నినో స్పెషల్ డ్రైవ్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో గ్రామం లొ నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణ, పైప్‌లైన్ లీకేజీల నివారణ, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల (ఓహెచ్ఎస్ఆర్) మరమ్మతులు, క్లోరినేషన్, తాగునీటి నాణ్యత పరీక్షలపై చర్చించారు. గ్రామంలోని అన్ని ఆవాస ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. అదేవిధంగా జలసిరి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ చిన్న రెడ్డి ఏపీఓ శ్వేతా, ఎంపీవో ప్రకాష్, వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, కార్యదర్శి పుష్పలత, ఉప సర్పంచ్ శివకుమార్, వార్డ్ సభ్యులు,వీబీజీ రామ్‌జీ సిబ్బంది పాల్గొన్నారు.

అత్తారింటికి వెళ్లి అదృశం, కేసు నమోదు చేసిన చేగుంట పోలీసులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 12:సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామానికి చెందిన కర్రె సుమన్ (26) వృత్తి ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవనం కొనసాగిం చేవాడు బుధవారం రాత్రి చేగుంట మండలం మక్కరాజ్పేట్ గ్రామం తన అత్తగారింటికి వచ్చి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు, అతని ఫోన్ స్విచాఫ్ వస్తుంది, అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల బంధువులు, వద్ద ఎంత వెతికినా కనిపించ కపోవడంతో అతని తండ్రి కర్రి స్వామి ఫిర్యాదు మేరక చేగుంట ఎస్ ఐ చైతన్య రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు ప్రారంభించారు.

వైరా పోలీస్ స్టేషన్ పనితీరుపై ఆకస్మిక తనిఖీ

అధికారులకు పోలీస్ కమిషనర్ దిశానిర్దేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంవిధుల నిర్వహణలో అప్రమత్తత, కేసుల దర్యాప్తులో వేగం, ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం వైరా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దర్యాప్తులోని కేసులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసి, నేరాల దర్యాప్తులో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి కేసు పురోగతిని అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సీసీటీఎన్ఎస్ లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ, నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని సూచించారు. రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ కమిషనర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.


ఫోటో రైట్ అప్...

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వశీకర్



నేరేడుచర్ల :(మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :70వ ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు నేరేడుచర్ల మండలం బోడల్ దిన్నె గ్రామానికి చెందిన విద్యార్థి కొడిద వశీకర్ ఎంపికయ్యాడు. గురువారం భువనగిరిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌లో సూర్యాపేట జిల్లా తరఫున పాల్గొన్న వశీకర్ అద్భుతమైన ఆటతీరుతో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం.ఈ నెల 13, 14, 15 తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో వశీకర్ నల్గొండ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు.వశీకర్ ఎంపిక కావడంపై పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ భరత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. వశీకర్ తండ్రి కొడిద మనోజ్ కుమార్, తల్లి కొడిద అపర్ణ తమ కుమారుడి విజయంపై హర్షం వ్యక్తం చేశారు. వశీకర్ రాష్ట్ర స్థాయిలోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్ర నామినేషన్ల ప్రక్రియ ఎన్నికల అధికారిగా మాజీ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):ఈనెల 13న యాదగిరిగుట్ట లోని సురేంద్రపురి వాసవి ఆర్యవైశ్య నిత్యాన్న దాన సత్రంలో వాసవి క్లబ్ 3104ఏ జిల్లా గవర్నర్ ఎన్నిక నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాశీ అన్నపూర్ణ సంకల్ప కే సి జి ఎఫ్, ఎన్నికల అధికారి, మాజీ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి గురువారం నేరేడుచర్లలో తెలిపారు.గవర్నర్ ఎన్నికల ప్రక్రియ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నియమ నిబంధనలు విధి విధానాలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 3 గంటల నుండి 4 గంటల వరకు నామినేషన్ల ఉపసహరణ, 4.15 గంటల నుండి 5.30 గంటల వరకు ఐఇసి అధికారులతో చర్చ, అనంతరం గవర్నర్ ఎంపిక ప్రకటన వెల్లడించనున్నట్లు తెలిపారు.వాసవి జిల్లాలో ని వాసవి క్లబ్బుల సభ్యులందరూ నియమ నిబంధనలు పాటిస్తూ గవర్నర్ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులను జైళ్ళలో పెట్టడానికి విడుదల చేసిన జీవో నెంబర్ 9ని రద్దు చేయాలి



హైదరాబాద్(మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఎనిమిది వేల కోట్ల రూపాయల నిధుల విడుదలకై ఉద్యమిస్తున్న విద్యార్థులు విద్యార్థులను అరెస్టు చేసి జైళ్లలో పెట్టడానికి తయారు చేసిన జీవో నెంబర్ 9 ని తక్షణమే రద్దు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం రాష్ట్రంలో వివిధ కోర్సులలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన ఫీజులను మొత్తం ప్రభుత్వమే భరించాలని అలాగే ఇప్పుడు విద్యార్థులకు ఇస్తున్న ఐదువేల రూపాయలు స్కాలర్షిప్ ను పదిహేను వేల రూపాయలకు పెంచాలని స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ కు బడ్జెట్ లేదని అందుకే చెల్లించలేకపోతున్నావని ముఖ్య మంత్రి పదే పదే ప్రకటించడం సరికాదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 35 నెలలు గడిచిందని ఈ 35 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ పన్నుల రూపంలో 7 లక్షల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వచ్చిందని అలాగే భూముల అమ్మకాలు మరియు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని అలాగే వివిధ బ్యాంకుల నుంచి అప్పుల రూపంలో నాలుగు లక్షల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని ఇంత డబ్బు వస్తే దేశ భవిష్యత్తుకు పునాది లాంటి విద్యార్థి విద్యార్థులకు కేవలం ఎనిమిది వేల కోట్ల రూపాయలు కేటాయించలేకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఈరోజు వరకు సంవత్సరానికి 2000 కోట్లు కేటాయించినా..ఇప్పటికీ దాదాపుగా ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి అయ్యేదని.. అసలు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తెచ్చింది వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్రపన్నుతోందని అనుమానం రేకెత్తుతోందని తక్షణమే ఫీజు బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిలు పల్నాటి యాదయ్య విజయుడు ఉన్నారు

కొమురవెల్లి మండల ముదిరాజ్ నూతన కమిటీ ఎన్నిక




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు గీత భిక్షపతి మరియు ఉమ్మడి మత్స్యకారుల సంఘం రాష్ట్ర నాయకులు తేలు ఇస్తారి లు,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కొమురవెల్లి మండల ముదిరాజ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ వివరాలు వెల్లడించారు.అధ్యక్షులుగా పుట్ట కనకరాజు,ఉపాధ్యక్షులుగా మల్లం బాలయ్య,బచ్చల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శిగా సార్ల లింగం,కార్యదర్శులుగా దండు నర్సింలు,నీల కొండయ్య,కోశాధికారు లుగా అనబోయిన సురేష్,కమిటీ సభ్యులుగా పాశం స్వామి,నీల బిక్షపతి,జిల్లా కృష్ణ,చిలుక కనకయ్య,పేర్ల వెంకటేష్,జాప అనిత,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ముదిరాజ్ సంఘం ఐక్యత, అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు,కుల పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకే మా కుటుంబం అంకితం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.ప్రజా సేవకే తమ కుటుంబాన్ని అంకితం చేస్తామని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం చేర్యాల పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో ఘనంగా జరిగాయి.ఈరోజు తన జన్మదినం సందర్భంగా కొమరవెల్లి మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి. అనంతరం కొమురవెల్లి నుండి చేర్యాల వరకు భారీ కాన్వాయ్ లతో ర్యాలీ నిర్వహించారు.అలాగే చేర్యాల వ్యవసాయ మార్కెట్లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన వేడుకలలో పార్టీ నాయకులు,ప్రముఖులు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన పోరాటాల పురిటి గడ్డ చేర్యాల,జనగామ ప్రాంతమన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేర్యాలకు రావాల్సిన సాగునీటిని గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలకు తరలించుకుపోయారని విమర్శించారు.గత ప్రభుత్వంలో కుటుంబ సభ్యులే మంత్రులుగా రాష్ట్రాన్ని పాలించి దోచుకున్నారని ఆరోపించారు.ఈ ప్రాంత బిడ్డగా చేర్యాల ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడతామని,ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉంటామన్నారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచి ప్రజలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఎస్ఐఆర్ లో నియోజకవర్గ వ్యాప్తంగా ఇరవై వేల ఓట్ల పైచిలుకు బయటపడ్డాయన్నారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లపై చర్చకు రావాలని కొమ్మూరి సవాల్ విసిరారు.అనంతరం మార్కెట్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి బాటలో నడుస్తూ ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు,రైతులకు సేవ చేస్తానని అన్నారు.కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిల్లేపల్లి సహకార సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకారం చైర్ పర్సన్ గ కట్ట రామారావు



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకార సంఘానికి నూతనంగా నియామకమైన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు, చైర్ పర్సన్ గా కట్ట రామారావు, పాలకవర్గ సభ్యులుగా కేసిరెడ్డి నర్సిరెడ్డి, వనం రామకోటయ్య, అనంత రేణుక, గజ గంటి ప్రవీణ్, కారింగుల సుజాత, దోరేపల్లి లింగమ్మ, గంటరాఘవరెడ్డి, దిండిగుల కిరణ్, మాలోత్ సైదా, నన్నెపంగా ఏడుకొండలు, బండ్ల నాగేశ్వరరావు, పల్లె లింగయ్యలు నియామకం కాగ సహకార సంఘం కార్యదర్శి నాగరాజు ప్రమాణస్వీకారం చేయించారు, అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ కట్ట రామారావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని, సహకారసంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నూతన పాలకవర్గం నియామకమైందని, మంత్రితోపాటు సహకరించిన స్థానిక నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టార్ కమల, కౌన్సిలర్లు ఎండి కలీం, ఇంజమూరు శ్రీకాంత్, ఖాదర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మత్స్య సహకార సంఘం చైర్మన్ చేరబోయిన వీరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ లు కొడాలి భాస్కరరావు, అనంత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంశట్ల లచ్చయ్య, వీరమాచనేని కృష్ణయ్య, బెల్లంకొండ నరసింహారావు,చలసాని మాధవరావు, కోడిద మనోజ్, వంగాలు జ్ఞానేశ్వర్ రెడ్డి, కొణిజెటి జ్యోతి బాబు, రణ పంగ నాగయ్య, మచ్చ శీను, కట్ట కృష్ణారావు, మోదాల వెంకట సైదులు, చింతమల్ల సైదులు, తిప్పన భాస్కర్ రెడ్డి, కరణం పాండయ్య,కరణం వినోద్, కుంకు శ్రీనివాసరావు, కుంకు మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ లో జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

కరీంనగర్ జిల్లా బిజేపీ ఉపాధ్యక్షులు దుర్శేటి సంపత్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 12 నవంబర్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం లో కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్శెట్టి సంపత్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరగబోయే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ విచ్చేస్తున్నారు అని తెలియజేశారు. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య విరుద్ధమైన రాజ్యాంగ విరుద్ధమైన కార్యకలాపాలకు ఒడిగడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,మామిడి హరీష్,అసెంబ్లీ కోకన్వీనర్ బత్తిని స్వామి,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,మండల ప్రధాన కార్యదర్శి కరికె సవీన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దూది సుధీర్, మండల కార్యదర్శి ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, మండల కోశాధికారి పిల్లి గోపాల్, మండల నాయకులు ఓరెం భార్గవ్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, దండవేణి రజినీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నాగపురి కిరణ్ కుమార్ గౌడ్..



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న ఎర్ర భాస్కర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన యాభై తొమ్మిది వేల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంలో కృషి చేసిన వార్డు సభ్యుడు బండారు సతీష్ కూడా కీలకంగా నిలిచారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించడం పట్ల పలువురు అభినందించారు.ఈ ఆర్థిక సాయం కుటుంబానికి కొంత ఊరటనివ్వనుంది. చెక్కు అందజేసిన సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గుంటి వేణుగోపాల్,ఇరి రాజలింగం,అనుముల రవి,తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. రైతులు ధాన్యాన్ని కల్లాల్లోకి తెచ్చుకుని రోజుల తరబడి ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని చేర్యాల పట్టణ బీఆర్ఎస్ పన్నెండవ వార్డు ఇంచార్జి శివగారి అంజయ్య విమర్శించారు.గురువారం చేర్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు నీరు లేక, కరెంటు కష్టాలతో పంటలు ఎండిపోయి నష్టపోతుంటే కాంగ్రెస్ నాయకులు సభలు, సమావేశాలతో గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా స్పందించి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని,లేనిపక్షంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు చింతల పరశురాములు,యూత్ అధ్యక్షుడు యాట బిక్షపతి,కొమురవెల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ ఊట్కూరి అమర్ గౌడ్,నాయకులు రాచకొండ శ్రీనివాస్,శనిగారి రాజు,తదితరులు పాల్గొన్నారు.